## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# నిరంతర వార్తా ప్రవాహం జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:291 | గురువారం , మే 22 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# యోగాకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని మోదీ

**యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.**





- యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- 'యోగాంధ్ర' వెబ్‌సైట్ ప్రారంభం: ఉండవల్లిలో 'యోగాంధ్ర' వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు.
- యోగా ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం అని, ఇది కొద్ది మందికో, కొన్ని ప్రాంతాలకో పరిమితమైంది కాదని అన్నారు.
- అందరి జీవితాల్లో యోగా భాగం కావాలని, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగా సాధన చేయాలని సూచించారు.

మిగతాది 2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..

### నక్సలిజంపై పోరాటంలో ఘన విజయమంటూ మోదీ పోస్ట్



ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై స్పందించిన ప్రధాని మోదీ .. భద్రతా దళాల విజయం పట్ల గర్వంగా ఉందని అన్నారు.

2లో

## కార్యకర్తల బాధ్యత తీసుకుంటా..

### ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా: లోకేశ్



2లో

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి



మిగతా 2లో

## 'సజ్జల' ఎస్టేట్‌లో ఆక్రమించిన అటవీ భూముల స్వాధీనానికి ఉత్తర్వులు

వైఎస్సార్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని వైకాపా నేత, గత ప్రభుత్వంలో సలహారు సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఎస్టేట్‌లో ఆక్రమిత అటవీ భూములపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు.



2లో



## మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయింది

### రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో సీఎం రేవంత్

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం (మే 21) రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సీఎం రేవంత్. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 2లో

- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడం వంటి ఘనతలు రాజీవ్ గాంధీకి సొంతమని కొనియాడారు.
- 1971 పాకిస్తాన్ యుద్ధంలో ఇందిరా గాంధీ చూపిన తెగువను ప్రస్తావించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు.




2లో

: మోదీ సర్కార్ ఇటీవలి కాలంలో పన్ను చెల్లింపుదారులకు సరళమైన, అనుకూలమైన పద్దతులను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని ద్వారా తలెత్తే సమస్యల పరిష్కారం, నివారణకు ఇకపై టాక్స్ పేయర్స్‌కి అవకాశం కల్పించాలని వారు భావిస్తున్నారు.

# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు.

'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్‌ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు?

అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేద్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్‌ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు.

దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారెటివ్స్ ఆఫ్ బెంచ్ ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది.

న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించారని ఆయన గుర్తు చేశారు. నిజానికి జస్టిస్ రమణ కొలీజియంలో ఉన్నప్పుడే ఇద్దరు సీనియర్లను కాదని జస్టిస్ గవాయిను సుప్రీంకోర్టుకు నియమించారు. లేకపోతే ఆయన సీజేఐ అయి ఉండేవారే కాదు. అదే విధంగా జస్టిస్ నాగరత్న వచ్చే ఏడాది భారత తొలి సీజేఐ అవుతున్నారంటే జస్టిస్ రమణ నేతృత్వంలోని కొలీజియం ఆమెను సుప్రీంకోర్టుకు ఎంపిక చేయడమే కారణం. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. ఈ విషయాలను జస్టిస్ గవాయి స్వయంగా వెల్లడించారు.

జస్టిస్ రమణతో పాటు పలు బెంచ్‌ల్లో ఉన్న జస్టిస్ గవాయి బహుశా ఆయన సీజేఐగా అయ్యే క్రమంలో ఎదుర్కొన్న సమస్యల్ని గ్రహించే ఉంటారు. బెంచ్‌లో చేరినప్పటి నుంచీ ఉన్నత స్థానానికి వచ్చేవరకూ తానెన్నో కుట్రపూరితమైన పరీక్షలకు గురయ్యానని, తాను, తన కుటుంబం మౌనంగా ఎంతో వేదనకు గురయ్యామని

## 'సజ్జల' ఎస్టేట్‌లో ఆక్రమించిన అటవీ భూముల స్వాధీనానికి ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి

కడప: వైఎస్సార్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని వైకాపా నేత, గత ప్రభుత్వంలో సలహారు సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఎస్టేట్‌లో ఆక్రమిత అటవీ భూములపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. సర్వే నంబరు 1,629లో 11 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. అందులో 55 ఎకరాల అటవీ భూమిని సజ్జల కుటుంబ సభ్యులు ఆక్రమించారన్నది ప్రధాన అభియోగం. దీనిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు సజ్జల ఎస్టేట్‌లో 55 ఎకరాల అటవీ భూమి ఉందని నిర్ధరించారు. దీనిపై ఇప్పటికే కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆక్రమణకు గురైన 55 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తాజాగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారులు గురువారం అటవీభూములను స్వాధీనం చేసుకోనున్నారు.

## ఏపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత



కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు.

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా.. వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియని ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

## ITR-U టాక్స్ ఫారం నోటిపై..

### ఇక తప్పులు సరిచేసుకోవటానికి 4 ఏళ్ల గడువు..

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ఆదాయపు పన్ను సంస్థ నేడు అప్ డేటెడ్ రిటర్న్ ఫారమ్ ఐటీఆర్-యు ని అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. దీని కింద పన్ను చెల్లింపుదారులు గతంలో దాఖలు చేసిన తమ పన్ను ఫారమ్ లో తప్పులు లేదా లోపాలను సరిచేసుకోవటానికి అవకాశం కల్పించబడుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫైనాన్స్ చట్టం 2025లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా ఇది తీసుకురాబడింది.

గతంలో పన్ను చెల్లింపుదారులు గడచిన 24 నెలల కాలం అంటే రెండేళ్లలో ఫైల్ చేసిన తమ పన్ను రిటర్న్స్ మాత్రమే తప్పులు సరిచేసుకోవటానికి అనుమతించబడేవారు. అయితే ప్రస్తుతం కొత్త చట్టంలో తెచ్చిన మార్పుల కింద వారికి ఈ గడువు 48 నెలలకు పొడిగించబడింది. అంటే ఎవరైనా టాక్స్ పేయర్ గడచిన 4 ఏళ్ల కాలానికి చెందిన ఏదైనా తన రిటర్న్ లో ఆదాయం చూపటం మిస్ అయినా లేక తప్పులు చేసినా వాటిని ఐటీఆర్-యు ఫారం కింద మార్పులు చేసి తిరిగి సబ్మిట్ చేయవచ్చు.

ఏఏ కారణాల కింద ITR-U దాఖలు అనుమతిస్తారు..?

గతంలో అసలు రిటర్న్ దాఖలు చేయకపోవటం

ఆదాయాన్ని తప్పుగా చూపటం

ఆదాయాన్ని తప్పుడు విభాగాల కింద పొందుపరచటం

క్యారీ ఫార్వర్డ్ నష్టాల తగ్గింపు

డిప్రీషియేషన్ తక్కువగా చూపటం

115 JB/115JCసెక్షన్ల కింద పన్ను క్రెడిట్ తగ్గింపులు

తప్పుడు టాక్స్ రేటు సెలెక్ట్ చేయటం

రిటర్న్ దాఖలు తర్వాత పొందిన ఆదాయం చూపటం కోసం

రిటర్న్ ఆలస్యానికి పన్ను జరిమానాలు..

అసెస్మెంట్ సంవత్సరం ముగిసిన ఏడాది తర్వాత ఐటీఆర్-యు దాఖలులో పన్ను బకాయి మొత్తంపై 25 శాతం పెనాల్టీ విధించబడుతుంది

12 నెలల నుంచి 24 నెలల కాలానికి ఆదాయంపై రిటర్న్ కి 50 శాతం జరిమానా.

24 నెలల నుంచి 36 నెలల నవీకరించబడిన రిటర్న్ దాఖలుపై 60 శాతం అదనపు పన్ను వర్తింపు.

36 నెలల నుంచి 48 నెలల మధ్య చేసిన దాఖలుపై 70 శాతం అదనపు పన్ను విధించబడుతుంది.

గడచిన మూడేళ్లలో ఇలా తర్వాత నవీకరించిన రిటర్న్స్ నుంచి ప్రభుత్వానికి ఏకంగా 8వేల 500 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ కాలంలో దాదాపు 90 లక్షల రిటర్న్స్ వచ్చాయి. ప్రస్తుతం గడువు నాలుగేళ్ల వెనకటి రిటర్న్స్ కూడా సరిచేసేందుకు అవకాశం కల్పించటంతో ప్రభుత్వ ఖజానాకు ఈ ఆదాయం మరింతగా పెరగవచ్చని తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..

### నక్సలిజంపై పోరాటంలో ఘన విజయమంటూ మోదీ పోస్ట్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు.

మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. "నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని రాసుకొచ్చారు. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరేగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

## యోగాకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్తల బాధ్యత తీసుకుంటా..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వైకాపా హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు. హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ ధైర్యం చెప్పారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని నిర్ణయించారు.

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

మొదటిపేజీ తరువాయి

బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

### నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

### గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

### ఎంటెక్ టు నక్సలిజం

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని

# కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ కృషితో అల్లాపూర్ లో ముంపు సమస్యకు చెక్.

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 22**
కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ డివిజన్లోని సబ్దర్ నగర్ లో పర్యటించి.. లక్ష్మీ నగర్ నుండి యూసుఫ్ నగర్ మీదుగా సబ్ధర్ నగర్ వరకు ప్రవహించే స్ట్రామ్ వాటర్ నాల ద్వారా వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై ముందే దృష్టి పెట్టిన కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ వరద ముంపు సమస్య రాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకుంటున్నారు... జీహెచ్ఎంసీ ఎస్ ఎన్ డి పి అధికారులు ఈ ఈ శ్రీనాథ్ రెడ్డి, డి రాజ్యలక్ష్మి, లతో కలిసి డివిజన్ లో పర్యటిస్తూ... కాలనీవాసులతో మాట్లాడి ఎక్కడెక్కడ వరద సమస్య తలెత్తుందో తెలుసుకుని నివారణ చర్యలు చేపడుతున్నారు... డివిజన్



లో కీలకంగా ఉన్న సబ్దర్ నగర్ నాలా విస్తరణ పనులను పరిశీలించారు. వర్షాలు మొదలయ్యేనాటికి పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సఫ్దర్ నగర్ నాలా విస్తరణతో సున్నం చెరువు, మైసమ్మ చెరువుల నుంచి వచ్చే వరద ముప్పు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఆకాంక్షించారు. వరద సమస్యలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకుంటున్న కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో చిన్నపాటి వర్షానికే కాలనీలు నీట మునిగేవని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ కృషితో చాలా వరకు ముంపు సమస్య తప్పుతుందని కాలనీవాసులు చెప్పారు. నాలా విస్తరణతో వరద సమస్యకు చెక్ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, అస్లం బేగ్, బాబా, మల్లేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు.



**ఏటూర్ నాగారం, జనసముద్రం న్యూస్, మే 21.**
మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతీయ రాజనీతిజ్ఞుడని, 1984 నుండి 1989 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశాడని, 40 సంవత్సరాల వయసులో అతి పిన్న వయస్కుడుగా భారత ప్రధానమంత్రి అయ్యాడని,1989 ఎన్నికల్లో ఆయన ఓడిపోయే వరకు సేవలందించారని తెలిపారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారతదేశాన్ని ఒకే తాటి పై తెలిపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లారీల నుండి మమ్మల్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే కి విన్నయించుకున్న రాజుపేట గ్రామస్తులు.



**జన సముద్రం న్యూస్ భద్రాద్రి జిల్లా ఎడిటర్ శ్రీ రామ్ సతీష్ కుమార్.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని రాజపేట గ్రామంలో ఇసుక క్వారీ నడుస్తున్నది ఈ క్వారీ నందు ఒక్కరోజు కూడా గ్యాప్ లేకుండా నిరంతరాయంగా లారీలు నడుస్తున్నాయి నడుస్తుండడం వలన రాజుపేట గ్రామస్తులు బాగా ఇబ్బందులకు గురవుతున్నారు ఇసుక క్వారీ దగ్గరకు వెళ్లి ఇసుక క్వారీ యజమాలతో మాట్లాడినాను వారు పట్టించుకోనడం లేదు నైటు నిద్ర లేకుంట కూడా లారీలు నడుపుతున్నారు లారీ యొక్క సౌండ్ కు నిద్ర కూడా రావట్లేదని గ్రామస్తులు తెలిపిన ఇసుక క్వారీ యజమానులు ఎటువంటి స్పందన లేకుండా పోయినది దీనిపై ఆగ్రహించిన గ్రామస్తులు జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ గారికి ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు గారికి విన్నవించుకోవడం జరిగింది మీరు ఆందోళన పడవలసిన అవసరం లేదని సమస్యని ఎమ్మటే క్లియర్ చేస్తామని ఇసుక క్వారీ వారి తోటి మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ గారు ఎమ్మెల్యే గారు రాజుపేట గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది

## మేము సైతం దేశం కోసం

- గురువారం నాడు పెద్దేముల్ మండల కేంద్రంలో తిరంగా ర్యాలి




**జనసముద్రం ప్రతినిధి మే22 పెద్దెముల్**
భారత సైన్యం దిగ్విజయంగా పూర్తి చేసిన"ఆపరేషన్ సింధూర్" కి మద్దతుగా గురువారం నాడు సాయంత్రం 4 గంటలకి పెద్దేముల్ మండల కేంద్రం లో భారత సైన్యము కి మద్దతుగా మేము సైతం మీ వెనకాల ఉన్నాం అని తెలియ జేయడానికి భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంద ని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొనాలని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# రైతులను మోసం చేస్తున్న సొసైటీ చైర్మన్లు...





- ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా...
- మొలకలు వస్తున్న ధాన్యం...
- పట్టించుకోని సొసైటీ పాలకవర్గం,అధికార యంత్రాంగం...
- ధర్నా చేయుచున్న పైతర గ్రామ రైతులు...

**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 21( జన సముద్రం న్యూస్):-**
రైతన్నలు కష్టపడి ఆరుగాలం పండించిన పంట అమ్ముకుందామంటే అన్నమో రామచంద్రా అంటూ బోరున విలపిస్తున్నారు. ధాన్యం తూకం కొనుగోలు కాకపోవడంతో వర్షానికి తడిసి మొలకలు వస్తున్న కూడా ఇటు సొసైటీ పాలకవర్గం మరియు అధికారులు పట్టించుకోకపోవడంతో పండించిన ధాన్యం మొలకలు రావడంతో చివరికి మాకు పురులమందే దిక్కు అంటూ కొల్చారం మండలంలోని పైతర గ్రామ రైతులు మెదక్ - సంగారెడ్డి ప్రధాన రహదారిపై వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ మొలకలు వచ్చిన ధాన్యమును చూపిస్తూ రైతులు ధర్నా చేయుచున్నారు ఒకవైపు తూకం వేసిన ధాన్యము లారీలు రాకపోవడంతో సొసైటీ పాలకవర్గం నురైతులు అడుగుచుండగా లారీలు వస్తలేవు మేమేం చేయాలి అని పాలకవర్గం తప్పించుకుంటున్నారు మా రైతుల గోడును అధికార యంత్రాంగం అర్థం చేసుకొని మేము పండించిన ధాన్యమును కొనుగోలు చేసి లారీలు పంపించి తూకం వేసిన ధాన్యమును రైస్ మిల్లర్లకు చేరవేయాలని పైతర గ్రామ రైతులు రోడ్డుపైన మొలకలు వచ్చిన ధాన్యము చూపిస్తూ అధికారులను వేడుకొనుచున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ కి.శే రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 22**
కూకట్పల్లి నియోజకవర్గం మాజీ ప్రధాని స్వర్గీయ కీ.శే రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిదిలోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల



రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, పోశెట్టిగౌడ్, బాలస్వామి, ఖలీమ్, రాజ్యలక్ష్మి, రమాదేవి, సౌందర్య, అరుణ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సాంకేతిక అభివృద్ధికి ఆద్యుడు రాజీవ్ గాంధీ : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

**జన సముద్రం న్యూస్, కరకగూడెం, మే 21.**
మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాందవుడు,యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు.భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు, దేశ



సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎర్ర సురేష్ , పోలేబోయిన రుక్మారావు , బరపటి వెంకన్న , జట్ల సత్యం , కరకపల్లి నాగేష్ , దంచనాల రాజేంద్రప్రసాద్ , సుర సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణుగూరు మండలంలో శివలింగాపురం గ్రామంలో 35 లక్షల వ్యాయామంతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు గారు.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి జిల్లా ఎడిటర్ శ్రీరామ్ సతీష్ కుమార్.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలోగల మున్సిపాలిటీ శివలింగాపురం గ్రామం నుండి బాపన కుంట వరకు 35 లక్షల వ్యాయామంతో డ్రైనేజీ పనులకు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు భూమి పూజ నిర్వహించారు పూజ నిర్వహించినా అనంతరం అధికారులతో కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ 35 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ డ్రైనేజీ పూర్తి నాణ్యతతో నిర్మించాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు అనంతరం అధికారులు మరలా వచ్చి డ్రైనేజీ పనులను



అనంతరం చెక్ చేయాలని నాణ్యతగా ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో క్వాలిటీ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వినపర్తి రవి కార్యకర్తలు కాంట్రాక్టర్లు ప్రజలు పాల్గొనడం జరిగింది

## పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ..



- ఇంద్రనగర్ సంఘంలో 122 మంది సభ్యులు..
- 18సం"నుండి 24లక్షల పొదుపు సంఘం ఆదాయం..

**జన సముద్రం న్యూస్ మే 21 ఎల్కతుర్తి మండలం**
మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు సభనంతరం ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా, దాసారపు రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి పవన్ పాలకవర్గ సభ్యులుగా తాడూరి కుమారస్వామి, కడారి మురళి, అంబాల రాజు, కడారి ఎల్లయ్య, అంబాల రమేష్, మిట్టపల్లి దినేష్, కడారి అనిల్, కడారి సుధాకర్, సాతూరి సురేష్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అద్దక్షులు, దేవాకరి కిష్టయ్య, సంఘ ఎన్నికల అధికారి కంచర్ల కిష్టయ్య సమితి గణకులు పోలు పూర్ణచందర్ సంఘ గణకుడు కోరే రవి గొర్రె అశోక్ రత్నాకర్ రెడ్డి అల్లి కిరణ్ రాజు సంఘసభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు


## కూకట్పల్లి నల్లచెరువును అభివృద్ధి పరచాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 22**
కూకట్పల్లి నియోజకవర్గంలో హైడ్రాధికారులతో మరియు వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులతో నల్లచెరువును పరిశీలించారు.. ఈ సందర్భంగా వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని చెరువు అభివృద్ధి కొరకు ఇప్పటికే నిధులు మంజూరైన కారణంగా త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని. అలాగే వర్షాలు పడినప్పుడు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం కాకుండా పైప్లైన్ నిర్మాణం (రిటర్నింగ్ వాల్స్) చేపట్టి దిగువకు నీరు వెళ్లే విధముగా చూడాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని బుధవారం నాడు అధికారులకు సూచన చేశారు.. జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని యం ఎల్ ఎ అధికారులకు తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**వెల్దండ,మే,22(జనసముద్రం న్యూస్)**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, లంబడి హక్కుల పోరాట సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ తదితర నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,అనంతరం మోతిలాల్ నాయక్,బాణావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర భారత యువ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించి, యువత రాజకీయాల్లోకి వచ్చేలా స్ఫూర్తి నింపిన నేత రాజీవ్ గాంధీ అన్నారు. 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు కల్పించడం, పంచాయతీ రాజ్, నవోదయ విద్యాలయాలు లాంటి అనేక పథకాలు ఆయన హయంలో వచ్చాయి అని గుర్తుచేశారు. టెలికాం, ఐటీ కమ్యూనికేషన్ రంగాలలో భారత్ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు,దేశానికి సాంకేతికతను తీసుకొచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపిన నేత అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన ఘనత రాజీవ్ గాంధీ సొంతమన్నారు,అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ అధ్యక్షుడు పర్వత రెడ్డి, తక్కెళ్ళపల్లి శేఖర్,పుల్లయ్య,ముదిగొండ రమేష్,తదితరులు పాల్గొన్నారు

# దేశ సమైక్యత సమగ్రతల కోసం బలిదానం అయిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- ఉగ్రవాదాన్ని రూపుమాపాలని ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ :**

దేశ సమైక్యత సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని ఇందిరా,రాజీవుల ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి



కొత్వాల, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాజీవ్ వారసునిగా ఆయన కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, ఆర్ టి ఏ డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూస్ నాయకులు ఎస్ ఏ జలీల్ ,కాంగ్రెస్ నాయకులు బద్దికిషోర్, గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై వెంకటేశ్వర్లు ఉండేటి శాంతి వర్ధన్ పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు కాపా శ్రీను ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ.రాజ్ కుమార్.



**జన సముద్రం న్యూస్,పినపాక, మే 21.**

ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని కొందరు నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొమరం నాగయ్య, జి. మంజుల, రెండు మండలాల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.21) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం గూడూరు గ్రామ వాస్తవ్యులు దంతూరి శ్రీనివాస్ సోదరుని కుమారుడు అనీష్ %-% ప్రవళిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.గుర్రాలదండి గ్రామ కొత్తతండా వాస్తవ్యులు ధరావత్ బుజ్జి - సంతు దంపతుల కుమారుడు అశోక్ నాయక్ శిరీషల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.గుర్రాలదండి గ్రామ కొత్త తండా వాస్తవ్యులు బానోత్ రాజ్ కుమార్ - శ్రీదేవి ల నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో గూడూరు మాజీ వాడు సభ్యులు బింగి శ్రీనివాస్,భువనగిరి మాజీ కౌన్సిలర్ వెంకట్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు వంశీ గౌడ్,ఈసారపు రవికుమార్ గౌడ్,కొంతం బాలకృష్ణ,రాంపల్లి అజయ్ గౌడ్,కవి నాయక్,మాజీ సర్పంచ్ లాలు నాయక్,కవి నాయక్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోనెల వారి వివాహ వేడుకలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు



**జన సముద్రం న్యూస్ మే 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన గోనెల ఏడుకొండలు,పద్మావతి దంపతులకుమారుడు నరేష్ రేణుక దేవి గార్ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన లిపినపాక శాసనసభ్యులుశ్రీ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారి పటముకు పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు గారు.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి ఎడిటర్ శ్రీరామ్ సతీష్ కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు గారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు మన భారతదేశానికి వినలేని సేవలో అందించారని ఇందిరాగాంధీ హత్య అనంతరం కాంగ్రెస్ పార్టీ తరఫున భారతదేశంలో భారత దేశ ప్రధానిగా అక్టోబర్ 1984 డిసెంబర్ 2 1989 వరకు మన భారత దేశ ప్రధానిగా పనిచేశారని భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని అతి చిన్న వయసులోనే 40 సంవత్సరాలకే ప్రధాని అయ్యాడని కాంగ్రెస్ పార్టీని ఎంతగానో బలోపేతం చేశారని వారి వల్లనే కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో పేరు



వచ్చిందని ఈ సందర్భంగా వారి గురించి ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు గారు గుర్తు చేసినారు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రి నాకి నవీన్ గారు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ గారు పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.21) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజున ఘట్కేసర్ మున్సిపల్ లోని డా.అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఘన నివాళి అర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్.మచ్చేందర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్,మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు కడపొల్ల మల్లేష్,కుతాడి రవీందర్,మాజీ ఎంపీటీసీ కందుల కుమార్ ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి,డీసీసీ



కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి రెహ్మాన్,బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి,అంకూషాపుర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగి శంకర్,సీనియర్ నాయకులు కె.నర్సింగ్ రావ్,గాయరు విశ్వనాథ్,కీసర గుట్ట దేవాలయ మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు చంద్ర మోహన్,చందు,సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.21) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజున ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం,పవర్ గ్రిడ్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించిన మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నానావత్ రూప్ సింగ్ నాయక్ ,వేముల మమత గౌడ్,బద్దం గోపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్జకుంట నరసింహ,ఘట్కేసర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్,పోచారం మున్సిపల్ నాయకులు పోలు నరేష్ గౌడ్,నాయకులు నానావత్ హుస్సేన్ నాయక్,వేముల మనిశరణ్ గౌడ్,మండల చాణక్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారులతో చర్చలు జరిపిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**జన సముద్రం న్యూస్ మే 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మిషన్ భగీరథ అధికారులసమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వేసవి కాలం సందర్భం గా నియోజకవర్గంలో మంచినీటి సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో మంచినీటి సౌకర్యం గ్రామాలలో ప్రజలకు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యేఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దివ్య క్షేత్రం భద్రాద్రిలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక.



**జనసముద్రం న్యూస్ మే 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలో గల ఆయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గారు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా భద్రాచలం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఆ మహానేతకు ఘన నివాళులు సమర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ భారత దేశ అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచించి దేశ అభివృద్ధిలో తనదైన పాత్రను పోషించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పొదెం. వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. లిస్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకుని మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# ఒక కార్యకర్త కోసం కేబినెట్ భేటీ.. దటీజ్ నారా లోకేష్

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 20.**
కార్యకర్తలంటే జెండాలు మోసేవాళ్లే. అవసరం తీరాక వాళ్లని ఎవ్వరూ పట్టించుకోరు. మిగతా పార్టీల్లో ఏమో కానీ కార్యకర్తల బలం, బలంగంతో 43 ఏళ్ల నుంచి రాజకీయ చేస్తున్న తెలుగుదేశం పార్టీకి మాత్రం కాదు. పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తకు కష్టం వస్తే.. మేమున్నాం అని ముందుకు వచ్చి అడ్డంగా నిలబడిపోతారు నారా లోకేష్. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తోట చంద్రయ్య టీడీపీలో యాక్టివ్ కార్యకర్త. అలాంటి కార్యకర్తను వైసీపీ మూకలు అడ్డగించి నడిరోడ్డుపై కత్తులతో తెగబడ్డారు. గొంతు కోసి ప్రాణం తీశారు. హత్య చేసే ముందు 'జై జగన్' అని అంటే వదిలేస్తామని చెప్పినా.. తన ప్రాణం పోయినా అననని 'జై టీడీపీ. జై చంద్రబాబు' అంటూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వైసీపీ రాక్షసుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన చంద్రయ్య కుటుంబానికి చంద్రబాబు, లోకేష్ అండగా నిలిచారు. చంద్రబాబే శ్మశాన వాటిక వరకు చంద్రయ్య పాడె మోశారు.



అధికారంలోకి వచ్చాక కుటుంబాన్ని ఆదుకుంటామని అప్పుడే హామీ ఇచ్చారు. నారా లోకేష్ అయితే తోట చంద్రయ్య పేరు తలవకుండా ఏ కార్యక్రమాన్ని ప్రారంభించరు. తోట చంద్రయ్యకు లోకేష్ ఇచ్చిన గౌరవం అది. చంద్రయ్య చనిపోయిన దగ్గరనుంచీ ఇప్పటివరకు ఆ కుటుంబానికి ఏవేం కావాలో అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడారు. ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఎంత చెయ్యాలో అంత చేశారు. అయినా కూడా ఆ కుటుంబానికి ఇంకా ఏదో చెయ్యాలనే తపన లోకేష్ గారిది. అందుకే పార్టీ కోసం తన ప్రాణాల్ని త్యాగం చేసిన చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు. సాధారణంగా.. ఒక ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే అతని కుమారుడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇస్తారు. కానీ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక కార్యకర్త కుమారుడికి ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ భేటీ పెట్టి, అందర్నీ ఒప్పించి చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించారు మంత్రి నారా లోకేష్. ఒక కార్యకర్త కుటుంబాన్ని శాశ్వతంగా ఆదుకోవడం అనేదానికి ఇంతకన్నా ప్రత్యక్ష ఉదాహరణ ఏముంటుంది.

## దివంగత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకున్న చంద్రబాబు నాయుడు



**జనసముద్రంన్యూస్, మే 21, వెల్దుర్తి మండలం**
జగన్ హయాంలో 2022 జనవరి 13న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో తెలుగుదేశం నేత తోట చంద్రయ్యను చుట్టుముట్టిన వైసీపీ రౌడీలు, పార్టీ మారనందుకు నడిరోడ్డు మీద గొంతు కోసి ఆయన్ను హత్య చేశారు . తోట చంద్రయ్య అంత్యక్రియల్లో ఆనాడు చంద్రబాబు నాయుడు పాల్గొని పాడె మోశారు. ఈనాడు చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు.

## నర్సరావుపేట లో జరిగిన "మినీ మహానాడు" లో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు






**జనసముద్రంన్యూస్, మే 21"పల్నాడు జిల్లా మహానాడు"**
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లో బుధవారం జరిగిన "పల్నాడు జిల్లా మినీ మహానాడు" కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి మరియు పలవురు టీడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచవరం ఎస్ఐగా ఎం.రోశయ్య బాధ్యతలు స్వీకరణ



**జనసముద్రంన్యూస్, మే 21**
పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం.రోశయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు రైల్వే పోలీస్ విభాగంలో పనిచేస్తూ పదోన్నతి పై మాచవరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.

## నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేపట్టిన పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మరియు స్థానిక పోలీసులు.

**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 21.**
గుంటూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూచనల మేరకు మరియు నవోదయం 2.%ా% కార్యక్రమంలో భాగంగా ది.21.05.2025 న ఎస్ హెచ్ ఓ మాచర్ల బృందం, మరియు విపి సౌత్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చింతల తండా గ్రామములో నాటు సారాయి గురించి దాడులు నిర్వహించారు కానీ అక్కడ ఎటువంటి నాటు సారా కేసులు దొరకలేదు. అంతట చింతల తండా గ్రామములో పదిమంది అనుమానిత వ్యక్తులను మాచర్ల మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి U/S అండర్ సెక్షన్



128 బి ఎన్ ఎస్ స్ చట్టం కింద బైండోవర్ చేయడమైనది. మాచర్ల ప్రొహిబిషన్ పరిధిలోని వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, మండలములోని వివిధ గ్రామాలను నాటు సారా రహిత గ్రామలుగా మార్చడానికి ప్రజలు సహకరిచాలని మాచర్ల ఎస్ హెచ్ ఓ తెలియపరిచినారు .

## ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు వడపోత

- **రాష్ట్రంలోని దాదాపు 12 నుంచి 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యే అవకాశం**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.**
రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా నేపథ్యంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఆయా నియోజకవర్గాల్లోను, జిల్లాల్లోనూ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల ద్వారా పూర్తి సమాచారం సేకరించిన ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోనుంది. అన్ని కోణాలలో అధికారుల వ్యవహారశైలీలపై పూర్తి సమాచారం సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో తప్పు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్స్, కేసులు నమోదు, అరెస్ట్ లు జరిగి పోయాయి. తాజాగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంతమంది సివిల్ సర్వీసెస్ అధికారులు హైదరాబాదులో రహస్య సమావేశమయ్యారనే దానిపై కూడా ప్రభుత్వం పూర్తి సమాచారం సేకరించింది. కానీ ప్రభుత్వ అధినేత ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈసారి ఐఏఎస్, ఐపీఎస్ బదిలీల్లో సమర్థులకు స్థానం కల్పించాలని సీఎం నిర్ణయించారు. ఆ మేరకు పలు వడపోతల అనంతరం ఒక ప్రాథమిక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని దాదాపు 12 నుంచి 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం 6గురు డిఐజిలకు కూడా బదిలీ జాబితాలో ఉన్నారు. నలుగురు ఐజిలకు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే సమాచారం. గుంటూరు, ఏలూరు రేంజ్ లకు కొత్త పోలీస్ బాస్ లు రానున్నారని తెలుస్తోంది. అదేవిధంగా విశాఖపట్నం కమీషనర్ మార్పు కూడా ఉండనున్నట్లు సమాచారం. ఈ బదిలీల ప్రక్రియలో ఒక రిటైర్డ్ డిజిపి చక్రం తిప్పుతున్నారు. దీంతో మంచి పోస్టింగులు ఎవరికి దక్కుతాయి, లూప్ లైన్ లోకి వెళ్లేది ఎవరు అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. అయితే వ్యవస్థను గాడిలో పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఈ బదిలీలు ఉంటాయని సమర్థులైన అధికారులకు తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందనే మెస్సేజ్ ఇవ్వటానికి ప్రభుత్వాధినేత ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంతవరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి.

## మాచర్ల ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న ఉచిత కంటి వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్, మే 21, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృష్ణవేణి అండ్ ఎస్వీఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్ అండ్ పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించినట్లు తెలిపారు. కంటి వైద్య శిబిరం తో పాటు ఇతర సమస్యలను వైద్యులు శిబిరంలో పరీక్షించునట్లు వారి పేర్కొన్నారు. మరిన్ని ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు... 7034 020977 , 7034020877 .



## మినీ మహానాడుకు ఆహ్వానం

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,మే 21:**
ఈనెల 22వ తేదీ తేదీ గురువారము ఉదయం 9 గంటలకు రాజంపేట పట్టణంలోని ఏబీ శరత్ చంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ నందు రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూతు ఇన్చార్జులు, గ్రామ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులందరు తప్పక హాజరై మినీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## పల్నాడు జిల్లా మహానాడులో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.**
నరసరావుపేట పట్టణంలో భువనచంద్ర టౌన్ హాలులో నిర్వహించిన పల్నాడు జిల్లా మహానాడు కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గారు, మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు , టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ , ఎమ్మెల్యేలు, జీడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు లు పాల్గొన్నారు. ఈనెల 27 నుండి 29 వరకు జరిగే మహానాడు ను విజయవంతం చేయాలని, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై నేతలు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ లో కొత్త జిల్లాలు!



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.**
ఏపీలో కొత్త జిల్లాలు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు మంత్రులతో జరిపిన చర్చల్లో భాగంగా.. ఎన్నికల సమయంలో జిల్లాల పునర్విభజనపై కూటమి ఇచ్చిన హామీలపై త్వరితగతిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా, పోలవరం లోని ముంపు మండలాలు, ప్రత్యేక జిల్లాల ఏర్పాటు దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఒకే విడతలో విద్యార్థులకు 15000 రూపాయలు జమ

గ్రీన్ టాక్స్ ను తగ్గిస్తూ కీలక నిర్ణయం ఏపీ విద్యార్థులకు శుభవార్త..రూ. 15000 జమపై కీలక అప్డేట్ వచ్చింది. స్కూళ్లు తెరిచేలోగా అకౌంట్లోకి రూ.15 వేలు అందించనుంది కూటమి సర్కార్. సంక్షేమ పథకాల వార్షిక క్యాలెండర్ విడుదల చ్జేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియజేయాలన్నారు.ఇక తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15,000 జమ చేస్తామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకే విడతలో ఈ నిధులు జమ చేస్తామన్నారు.అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో ఉన్న వాహనదారులకు%ొ% ఊరట కలిగించేలా కీలక ప్రకటన చేసింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధించిన గ్రీన్ టాక్స్ ను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది కూటమి సర్కార్. ఈ నిర్ణయంతో సరకు రవాణా వాహనదారులకు ఆర్థికంగా భారం తగ్గుతుంది.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 21.**
మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణం 30వ వార్డు కు చెందిన ఆలేటి మరియదాసు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పల్నాడు జిల్లా వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు .

# రసవత్తరంగా సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి

- ఒంటిమిట్ట-సిద్ధవటం-అట్లూరు మండలాల నుండి పలువురు నాయకుల హెూరాహెూరీ రేసు
- సిద్ధవటం మార్కెట్ యార్డు చైర్మన్ పదవి నిజమైన పార్టీ నేస్తానికే ఇవ్వాలి: కార్యకర్తల డిమాండ్



**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, మే 21:** కడప జిల్లాలో నామినేటెడ్ పదవుల చర్చలు వేడెక్కాయి. ముఖ్యంగా సిద్ధవటం మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఎవరికివ్వాలి అన్న అంశంపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. “పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచినవారికి గుర్తింపు ఇవ్వాలి. అధికారం వచ్చిన తర్వాతే పార్టీలోకి వచ్చే వారికి పదవులు కట్టబెట్టడం అన్యాయం అవుతుంది” అంటూ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. చైర్మన్ పదవి కోసం పార్టీలో క్రియాశీలంగా ఉన్న నిస్వార్థ కార్యకర్తలే అర్హులు అన్నది కార్యకర్తల వాదన. “పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కార్యకలాపాలకు దూరంగా ఉన్న కొంతమంది నేతలు, ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నామినేటెడ్ పదవుల కోసం తెరచాటు ప్రయత్నాలు ప్రారంభించడమేంటి?” అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. “కష్టకాలంలో పార్టీ కోసం శ్రమించిన వారికి పదవి ఇవ్వడం ద్వారా, పార్టీ నిబద్ధతకు గౌరవం చెల్లించినట్టు అవుతుంది. అదే సమయంలో భావితర నాయకులకు స్పష్టమైన సందేశం ఇస్తుంది %-% పార్టీలో సేవలుంటేనే గుర్తింపు లభిస్తుందని” అంటూ ఓ సీనియర్ కార్యకర్త అభిప్రాయపడ్డారు. పార్టీ శ్రేణుల్లో విశ్వాసం కలిగిన, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న నేతలనే పదవులకు పరిశీలించాలని కోరుతున్నారు. “అధికారంలో ఉన్నప్పుడు కాకుండా, పార్టీ ఒడిదుడుకుల సమయంలో కార్యకర్తలను చైతన్యపరిచి ముందుకు నడిపించిన నాయకుడికే చైర్మన్ పదవి ఇవ్వాలి” అనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఇక జిల్లా నామినేటెడ్ పదవుల ప్రక్రియలో సముచితమైన నిర్ణయం తీసుకుని, నిబద్ధత ఉన్నవారికి మద్దతుగా నిలవాలని కార్యకర్తలు పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నారు. “పార్టీలో వాస్తవమైన లాయల్టీ ఉన్నవారికి గౌరవం లభిస్తేనే, భవిష్యత్ నేతల్లో నిబద్ధత పెరుగుతుంది” అని స్పష్టం చేస్తున్నారు. సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆసక్తి కేంద్రంగా మారింది. రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచే ఈ పదవిని అందుకునేందుకు నేటి రాజకీయ వాతావరణంలో పలువురు నాయకులు పోటీ పడుతున్నారు. అధికార, ప్రత్యక్షపరిచయాలు, సామాజిక నేపథ్యం, స్థానిక ఆదరణ వంటి అంశాల సమ్మేళనంతో ఈ పదవిపై ఆధిపత్య పోరుకు రంగం సిద్ధమైంది.

### ఒంటిమిట్టనుంచి ఓబినేని చక్రం తిప్పేనా?

ఒంటిమిట్ట మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మ ఈ పదవిని సాధించేందుకు అన్ని రకాలుగానూ పావులు కదుపుతున్నారు. అధికార టిడిపి పార్టీకి అనుగుణంగా జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ సవితమ్మ ఆశీర్వాదాన్ని పొందే యత్నంలో ఉన్నారు. ఆమెతో సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, స్థానికంగా నేతల మద్దతును కూడగట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఒంటిమిట్ట మండలంలో బహిరంగంగా ఈ పదవిపై పోటీలో ఉన్న అభ్యర్థిగా ఆమెనే పేర్కొనడం, ఆమెకు కలిసొచ్చే అంశం. మహిళా అభ్యర్థిగా రాబోయే రాజకీయం దృష్ట్యా పార్టీ సానుకూలంగా చూడవచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి.

### సామరస్యంతో ముందుకు నడిచే నాయకుడు కాడే శ్రీనివాసులు నాయుడు

సిద్ధవటం మండలం భాకరాపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కాడే శ్రీనివాసుల నాయుడు కీలక అభ్యర్థిగా పరిగణనలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ నిండు విశ్వాసంతో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నేత. వర్గ రాజకీయాలకు దూరంగా ఉండి అందరితో సంబంధాలు కొనసాగించడమే ఇతని బలమైన అస్త్రం. శాంత స్వభావం, అందరికీ అందుబాటులో ఉండే ప్రస్థానం ఇతనికి జనం మధ్య విశ్వసనీయతను కల్పించింది. టిడిపి కి చెందిన ఒంటిమిట్ట, సిద్ధవటంమండల శ్రేణులు ఇతనిని వ్యతిరేకించక పోవడం గమనార్హం. జగన్మోహన్ రాజు వంటి కీలక నాయకుడు ఇతని పేరును ప్రతిపాదించారన్న సమాచారం ఇతనికి ఊతమిస్తోంది.

### మాజీ జడ్పీటీసీ చలమయ్య ఆశలు

ముమ్మడి గుంట పల్లికి చెందిన సిద్ధవటం మాజీ జడ్పీటీసీ సభ్యుడు చలమయ్య కూడా చైర్మన్ పదవిపై కన్నేశాడు. స్థానికంగా తన అనుచర వర్గాన్ని బలోపేతం చేయాలన్న ఆలోచనతో ఈ పదవిని తన అనుచరులకు లభించేలా ప్రయత్నాలు చేస్తున్నాడు. తనపై జగన్మోహన్ రాజు మద్దతు ఉందన్న నమ్మకంతో పైరవీలు పెంచుతున్నాడు. ఇతను సైతం పోటీకి గట్టి అభ్యర్థిగా ఉండే అవకాశం లేకపోలేదు.

### యస్ . రాజంపేట నుంచి రాంప్రసాద్ దూసుకెళ్తారా?

సిద్ధవటం మండలం ఎస్.రాజంపేటకు చెందిన మాజీ సర్పంచ్ సంజీవరాయుడు కుమారుడు పార్ల రాంప్రసాద్ కూడా రంగంలో ఉన్నారు. కుటుంబంగా రాజకీయంగా మంచి నేపథ్యం ఉండడం, పల్లా శ్రీనివాస్ వంటి రాష్ట్ర అధ్యక్షుని మద్దతుతో పదవి కోసం ప్రయత్నించడమంటే ఉత్సాహానికే సంకేతం. అయితే మండలంలో అతని మద్దతుదారుల సంఖ్య ఎంత అనే అంశం ఈ పోరులో అతనికి కీలకం.

### తెర వెనుక ఓ నాయకుడు ప్రయత్నాలు

ఒంటిమిట్ట మండలంలో నుంచి పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ నాయకుడు సైతం ఈ పదవిని ఆశిస్తూ తనంత తాను పైవర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మౌనంగా నడుస్తున్న ఈ నాయకుడి పేరు ఎప్పుడైనా బయటపడితే పోటీ చిత్రమే మారిపోవచ్చు. మొత్తం మీద సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరి వశమవుతుందో అనే అంశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఒంటిమిట్ట%-%సిద్ధవటం%-%అట్లూరు మండలాల్లో రాజకీయ అనుసంధానాలు, సామాజిక శ్రేణులు, నాయకత్వ పటిమ తదితర అంశాలు బేరీజు వేసుకునే అవకాశం ఉంది. ఇది కేవలం వ్యక్తిగత ప్రయోజనం కంటే, రాబోయే ఎన్నికల తాలూకు సామూహిక ప్రభావానికి కేంద్రబిందువుగా మారబోతోంది

## కడపలో జరిగే మహానాడు హాజరయ్యే కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాట్లు పరిశీలించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.





**రామాపురం జనసముద్రం న్యూస్ మే 21**
రామాపురం : ఈనెల 27, 28, 29 న కడపలో జరిగే మహానాడుకు వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం గువ్వలచెరువు వద్ద జాతీయ రహదారి పక్కన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు భోజన వసతిని ఏర్పాట్లను మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా ,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు ,అన్నమయ్య జిల్లాలనుంచి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు గువ్వల చెరువులో భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు . కార్యకర్తలకు వాహనాల పార్కింగ్ భోజనాలు స్థలాలను పరిశీలించారు .పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, ఆజాం భాష రేఖం సోదరులు ,సురేందర్ రెడ్డి, చెన్న క్రిష్ణ రెడ్డి, ధన, హరినాథ్ రెడ్డి, చిట్టి రెడ్డయ్య ,సుభాన్ భాష మల్లికార్జున, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం, జనసముద్రం న్యూస్ మే 21**
రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామం గాజులపేటలోని వరుడి స్వగృహం నందు జరిగిన రాతికోట వెంకటరామయ్య కుమారుడు రెడ్డి మల్లయ్య, జాహ్నవిల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకొని ఒకటైన నూతన జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెళ్లి వారు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.

## కడప మహానాడుకు భారీగా యువత తరలింపు



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, మే 21:**
కడప పట్టణంలో ఈనెల 27 28 29 తారీకుల్లో జరుగుతున్న మహానాడుకు, రాజంపేట నియోజవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలం నుంచి తెలుగు యువత పక్షాన కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులను విద్యావంతులను నారా లోకేష్ అభిమానులను తరలించడం జరుగుతుందని మండల తెలుగు యువత నాయకుడు మఠం రాజు తెలిపారు. మండలంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ ముఖ్యంగా నారా లోకేష్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల యువతలో మంచి అభిప్రాయం వ్యక్తం టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావడంతో రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన జరగడంతో నిరుద్యోగులైన యువకులు ఈ ప్రభుత్వం పట్ల లోకేష్ గారి వ్యవహార శైలి పట్ల ఆకర్షితులైనారని తెలిపారు. మండలంలోని 13 పంచాయతీల నుంచి పంచాయతీకి కనీసం వంద మందిని మహానాడుకు తీసుకెళ్ళేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. రాజంపేట నియోజవర్గం సీనియర్ నాయకుడు మాజి రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య సహాయ సహకారాలతో మహానాడు జరిగే మూడు రోజులకు భారీ ఎత్తున జన సమీకరణ చేయడం జరుగుతుందని రాజు తెలిపారు. వైస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బహిర్గతం కావడంతో ప్రజలందరూ జగన్ రెడ్డి పట్ల ముఖ్యంగా కడప జిల్లాలో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. తెలుగుదేశం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు ఈ రాష్ట్ర పురోభివృద్ధికి చంద్రబాబు విజన్ కు తార్కనులుగా నిలుస్తాయన్నారు. మండలము నుండి పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు యువకులు హాజరు కావాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నానని మఠం రాజు తెలిపారు.

## బలహీన వర్గాలకు వెన్నుదన్ను అన్న ఎన్టీఆర్..!





- చంద్రయ్య. జల్లయ్య త్యాగాలు మరవలేనివి..!
- జిల్లా మహానాడులో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మే 21 , మాచర్ల :**
చైతన్యవంతమైన రాజకీయాలకు వేదిక తెలుగుదేశం పార్టీ అయితే బలహీన వర్గాలకు వెన్నుదన్ను అన్న ఎన్టీఆర్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట, భువనచంద్ర టౌన్ హాల్ నందు జరిగిన పల్నాడు జిల్లా స్థాయి మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, ఆయన మాట్లాడారు. దేశ రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన పార్టీ.. టీడీపీ అని గుర్తు చేశారు. ప్రజాహితం కోసం అన్న ఎన్టీఆర్ అనునిత్యం పరితపించారని చెప్పుకొచ్చారు. పేదలకు ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందించేందుకు అహర్నిశలు పాటు పడ్డారని వివరించారు. సమాజంలో సగభాగమైన ఆడబిడ్డలకి ఆస్తిలో సమాన హక్కు కల్పించి.., నవ సంస్కరణలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఆ మహనీయుడు వేసిన బాటనే పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ అనుసరిస్తున్నారని చెప్పుకొచ్చారు. నిరంతర శ్రామికుడు, అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు అని కొనియాడారు. 75 ఏళ్ల వయస్సు లో ఆయన కృషి, పట్టుదల చూసి కేడర్ చాలా నేర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కోసం.. రాష్ట్రాభివృద్ధి కోసం.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పునరుద్ఘాటించారు. నవతర పరిపాలనకు ఆధునిక సాంకేతికతను జోడించి.., అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కడప జిల్లా వేదికగా ఎంతో ఘనంగా జరగనున్న మహానాడు కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

### చంద్రయ్య.., జల్లయ్య త్యాగాలు మరవలేనివి..!

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన చంద్రయ్య, జల్లయ్య త్యాగాలు మరవలేనివి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ తప్పకుండా ఆదుకుంటుందని వివరించారు. పార్టీ కోసం ప్రాణ త్యాగం చేసిన తోట చంద్రయ్య ను గుర్తు చేసుకుంటూ ఆయన కుమారుడు వీరాంజనేయులు కు ప్రభుత్వ ఉద్యోగం అందజేసి చంద్రబాబు ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ జీవి.ఆంజనేయులు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ బాబు, టిడిపి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్, మే 21, వెల్దుర్తి**
ఇటీవల పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శిరిగిరిపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి సూరిబాబు, నాగరాజు, రాజులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పరామర్శించారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి ధైర్యం చెప్పారు. హాస్పటల్లో అందుతున్న చికిత్స వివరాలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడకండి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోడూరు జయచంద్రారెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీర్ ప్రసాద్ రెడ్డి,






- టిటిడి మాజీ పాలకమండలి సభ్యుడు సుగ వాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, జన సముద్రం న్యూస్ మే 21:-**
రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మరియు టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సువాసి ప్రసాద్ బాబు బుధవారం రాయచోటి మండలం, కాటిమాయకుంట గ్రామం,మూలపల్లె కు చెందిన కోడూరు జయచంద్ర రెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 22,05.2025

## దేశానికి సాంకేతికతను తీసుకోచ్చి విప్లవాత్మక మార్పులకు కారణం రాజీవ్ గాంధీ ,మల్లు నందిని విక్రమార్క

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్:**

మధిర పట్టణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత కూడ రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు





మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## తీర్మానాలు చేయకుండా చెరువును దళారికి అప్పగించే హక్కు అధ్యక్షుడికి ఎవరిచ్చారు...?

- **సంఘంలో సమావేశం నిర్వహించి వాటాదనం పంపిణీ చేయాలి..**
- **దళారి కాంటాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్..**
- **విలేకరుల సమావేశంలో ఇందుర్తి మత్స్యకారులు...**



**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే 21:**

మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇందుర్తి సంగోజీపేట చెరువును దళారికి అప్పగించిన సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనుతోపాటు అందులో భాగస్వామ్యం అయిన డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆసంఘంమాజీఅధ్యక్షులుగౌరవేణి కనకయ్యతోపాటు పలువురు అధికారులను కోరారు.

బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ముందు పలువురు మత్స్యకారులు విలేకరులతో వారు మాట్లాడుతూ గంగపుత్రులు, ముదిరాజులు 4వందల మంది సభ్యత్వం పొంది ఐక్యమత్యంతో కలిసి సంఘం అభివృద్ధి కోసం పని చేస్తున్నామన్నారు.గత సంవత్సరం 16నెలల క్రితం గట్టు శ్రీనివాస్ అనే వ్యక్తి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత సంగోజీపేట చెరువు,ఊర చెరువులోని చేపలవిక్రయించగా 6నుంచి 8లక్షల రూపాయలు వచ్చాయన్నారు.ఈ ఆదాయంలో సంఘం యొక్క ఖర్చులు పోను మిగులు డబ్బులను సంఘ సభ్యులకు వాటాదనం ఇవ్వకుండా మరల జనరల్ బాడీ సమావేశాలు పెట్టకుండా ఈనెల 18న ఆదివారం సంగోజుపేట చెరువును దళారులకు వేలంపాటలో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వేలంపాటకు సంబంధించి కేవలం 20మంది సభ్యులతోమాత్రమేసంతకాలు పెట్టించి వేలంపాట వేశారన్నారు.

సంఘంలో 4వందల మంది సభ్యులు ఉండగా జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా తీర్మానం చేయకుండా అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ కు చెరువును దళారికి అప్పచెప్పే అధికారం ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు.సంఘంలో ఉండే మత్స్యకారులు చాపలు పట్టుకొని అమ్ముకొని జీవనోపాధిపొందేవిధంగాఉండాలేతప్ప,మత్స్యకారులకు తెలియకుండా దళారులకు ఏ విధంగా చెరువును విక్రయిస్తారని మండిపడ్డారు.ఇప్పటికైనా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి సంఘంలో ఉండే ఆదాయం ఖర్చు సంఘ సభ్యులకు తెలియపరిచి మత్స్యకారులు చాపలు పట్టుకునే విధంగా తీర్మానంచేసేలాఅధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

దళారికి ఇచ్చిన సంఘజీపేట చెరువును రద్దు చేయాలనిసభ్యులుకోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘము డైరెక్టర్ కన్నం కనకయ్య,సభ్యులు బొల్లి వెంకట నర్సు, గౌరవేని తిరుపతి,గౌరవేనీలింగమూర్తి,పలువురుమత్స్యకారులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రలో..హిందూ ఐక్యతను చాటుదాం.

- **పార్టీలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే యాత్ర లక్ష్యం..**
- **ఏక్తాయాత్ర బీజేపీ మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం..**
- **ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు...**






**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ 21:**

రాజకీయాలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా,ఈనెల 22న గురువారం కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపీ ఏక్తాయాత్ర మండల ఇంచార్జి ఖమ్మం వెంకటేశం, బిజెపి పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ కోరారు.

బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని స్వయంభు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హిందూ వ్యతిరే యాత్ర విజయవంతం కావాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండిసంజయ్‌కుమార్‌ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హిందూ ఏక్తా యాత్రకు మండలంలోని ప్రతి గ్రామం నుండి 3గంటలకు బస్సులు ఏర్పాటు చేశామనిఅందులోహిందూబంధువులు ప్రతిఒక్కరు తరలివచ్చిసత్తా చాటాలన్నారు.

మండలం నుండి దాదాపు రెండు వేల మందికి తగ్గకుండా స్వచ్ఛందంగా తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి నర్సయ్య గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్లు బుదార్తి మహేందర్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్,భీమరా లక్ష్మణ్, గర్దాస్ సతీష్,బుర్ర శ్రీనివాస్,నక్క రాజేందర్, గొల్లపల్లి సధాచారి,గుళ్ళ రాజు, తులాఇల వెంకటేష్, గోలి ప్రాతినవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(మే.21) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ 1వ వార్డులో 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత పాలక వర్గం సహకారంతో ఘట్కేసర్ మున్సిపల్ 1వ వార్డులో 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని,రానున్న రోజుల్లో ప్రతి వార్డు లోని వాడలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలనిసూచించారు.పలు వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,1వ వార్డు అధ్యక్షుడు చంద్ర శేఖర్,సురేష్ రావు,వారికుప్పలలింగస్వామి,పురుషోత్తం నాయక్, కడుపొల్లరాజు,వార్డుప్రజలుతదితరులుపాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళి

జనసముద్రం న్యూస్,
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్ గాంధీకి విగ్రహానికి మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఘనంగా నివాళులు అర్పించారు.

హైదరాబాద్ లో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

దేశంలో కంప్యూటరైజేషన్, టెలీ కమ్యూనికేషన్స్ విప్లవానికి ఆద్యులని, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని.. ఆ మహనీయుడి సేవలను



గుర్తు చేసుకున్నారు.

## టిప్పర్ లారీ ఢీ .ఒకరు మృతి.



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 21// హుజురాబాద్**

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది..

వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద స్కూటీపై వెళ్తూ రోడ్డు క్రాస్ చేస్తూ ఉండగా టిప్పర్ వెనుక నుంచి వచ్చి ఢీ కొట్టిన సంఘటనలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్ర గాయాలతో మృతి చెందాడు ఈ ప్రమాదంలో టిప్పర్ టైరు వ్యక్తి నడుము నుంచి వెళ్లగా పేగులు బయటికి వచ్చి, కిడ్నీలు పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.. మృతుడు వయస్సు 35 సంవత్సరాలు ఉంటుంది.. పోలీసులు కేసు నమోదు చేసుకొని టిప్పర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు .మృతి చెందిన యువకుని వివరాలు తెలియాల్సి ఉంది

## సురేంద్రపురి లోని కంచికామకోటి పీఠం పంచముఖ హనుమదీశ్వర,వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి దివ్యోత్సవము,22వ వార్షికోత్సవం .







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

హనుమాన్ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సురేంద్రపురి లోని కంచికామకోటి పీఠం పంచముఖ హనుమదీశ్వర,వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి దివ్యోత్సవము ,22వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.22వ తేదీన ఉదయం 6 గంటలకుమూలమూర్తులకు పంచామృత నిజాభిషేకం, అలంకరణ,సహస్రనార్చన,మాలావిరమణకార్యక్రమం. ..ఉదయం 9.30 నిమిషాలకు నవగ్రహ హోమము, మూల మంత్ర దేవతాహోమము,శ్రీమాన్యాసూక్త హోమము,రుద్రహవనము,బలి ప్రధానం,పూర్ణాహుతి, ఉదయం 11 గంటలకు శ్రీ సువర్చలా సహిత పంచముఖ హనుమంతుని కళ్యాణ మహోత్సవం...మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద కార్యక్రమం.సాయంత్రం 6 గంటల నుండి కోలాట హెచ్ ఎన్ ఎన్ భజనలు,బాణసంచా వెలుగుల నడుమ స్వాము వారి కళ్యాణం సేవ ఊరేగింపు నిర్వహించనున్నట్టు తెలిపారు...అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక,సంప్రదాయం కార్యక్రమలు వైభవంగా నిర్వహించానున్నటు తెలిపారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.21) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం గూడూరు గ్రామ వాస్తవ్యులు దంతూరి శ్రీనివాస్ సోదరుని కుమారుడు అనీష్ – ప్రవళికల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,నరేందర్ నాయక్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,జక్కి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 లక్ష్యాన్ని నేరవేర్చాలి

- **గొల్ల చెరువు పై మొక్కలు నాటి సంరక్షించాలి**
- **తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి**



**జనసముద్రం వార్తలు ప్రతినిధి తాండూరు (మే21)**

పట్టణవాసులకు మంచి నీటితో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న అమృత్ 2.0 లక్ష్యాన్ని నేరవేర్చేందుకు అమృత మిత్రులు పని చేయాలని తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి సూచించారు.బుధవారం రోజు తాండూరు పట్టణంగొల్ల చెరువు కట్ట పై అమృత మిత్రలతో అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతు 2038 సంవత్సరంనాటికి ప్రజలందరికి మంచినీరు అందజేయడంతో పాటు మొక్కులు నాటి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందజేయాలనే ఉద్దేశంతో అమృత్ 2.0 పథకాన్నీ అమలు చేస్తోందన్నారు.ఇందులో బాగంగా కట్ట పై మొక్కలు నాటి వాటిని రక్షించాల్సిన భాధ్యత అమృత మిత్రలపై ఉందన్నారు.కావున అమృత లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమములో మున్సిపల్ డిఈఈ మణిపాల్,మేనేజర్ నరేందర్ రెడ్డి,మెప్మా టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, కోఆర్డినేటర్ విశాల,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల,మాజి కౌన్సిలర్ రాము తధితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని సోమాజిగూడా లో శ్రీ రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఇతర నేతలతో కలిసి పులా మాల వేసి ఘన నివాళులర్పించారు.






## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్, మెడికల్ కిట్లు పంపిణీ



**వెల్దండ,మే,22(జనసముద్రం న్యూస్)**

ప్రపంచంలో అమ్మలేని గ్రామం దేశం లేదని సృష్టికి మూలమే తల్లి అని సుధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య అన్నారు,

మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణి మహిళలకు న్యూట్రిషన్, మెడికల్ కిట్టులను తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు అందులోనే భాగంగా బుధవారం సుధాపల్లి గ్రామంలో ఉప్పల వెంకటేష్ సహకారంతో మెడికల్ కిట్లను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు, అనంతరం మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య మాట్లాడుతూ అమ్మతనం మాటల్లో వర్ణించలేనిది అక్షరాలలో రాయలేనిది అమ్మ ప్రేమ అమ్మ ఈ సృష్టిలో తీయని పదమని అన్నారు, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని వెంకటయ్య గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సుధపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొప్పుల శివ కుమార్ గౌడ్, కొప్పుల భరత్ కుమార్ గౌడ్, కొప్పుల శ్రీరాములు, పందుల శ్రీకాంత్, పందుల మానస, శివాని తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ కుమారుడు స్వాగతం పలికిన బీహార్ ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం..



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ గారి కుమారుడు హిమాన్షు రావు ఈ రోజు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా హిమాన్షు గారిని బిఆర్ ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు జనగామం పాండు గారి ఆధ్వర్యంలో వివేర హెటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో భువనగిరి మునిసిపల్ మాజీ చైర్మన్ యాంబోయిన ఆంజనేయులు బిఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ , భువనగిరి టౌన్ అధ్యక్షులు కిరణ్ బిఆర్ ఎస్ యువ నాయకులు జడల యాశీల్ రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నేత యశిల్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.21)జనసముద్రం న్యూస్**
భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులుతీసుకున్నారు.అందరినిచల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కటిక జంగయ్య,నానం కృష్ణ,గ్రామ పెద్దలు,యువకులు శివ,మణికంఠ,బన్నీ,శ్రీనాథ్, సాయి,బాను,శ్రీకాంత్,సాయి,శివ,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీక ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 21 మే**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం ,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాలగూడ లో గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర శేఖర్,సీనియర్నాయకులు,యూత్కాంగ్రెస్ నాయకులు,



కాంగ్రెస్మహిళానాయకురాళ్ళు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతంగా పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ ని కోరిన కార్పొరేటర్




**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 21 మే**
మల్కాజ్గిరిఎమ్మెల్యేమర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బల్దియా జోనల్ కమిషనర్ రవి కిరణ్ ని కలిసి, డివిజన్ లో జరుగవలసిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.
గౌతమ్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనతోపాటు రోడ్లు,బాక్స్ డ్రైనేజీలు, పారిశుధ్య పనుల కోసం అవసరమైన నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని వివరించుతూ
జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కూడా చర్చ జరిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.

## వెన్నెల కాలేజీలో 25th గ్రామ పాలన అధికారులు రాత పరీక్ష పై పరిశీలించిన కలెక్టర్

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం శివారులో గల వెన్నెల కళాశాలలో
ఈ నెల 25 న జరిగే గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష సెంటర్ లో ఏర్పాట్లని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, జగన్, వెన్నెల కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మంజీరా మొదటి బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్



**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 21, ( జనసముద్రం న్యూస్):**
కొల్చారం మండలంలోని పోతం శెట్టిపల్లి టీ జంక్షన్ ఏడుపాయలకు వెళ్లి దారిలో మొదటి బ్రిడ్జి దిగువ భాగంలోఉన్నచెక్ డ్యామ్ పై గుర్తుతెలియని మృతదేహం బుధవారం కనిపించింది. మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన జాలర్లు మంజీర నదిలో చేపలు పడుతుండగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది అన్నారు. జాలర్లు ఇచ్చిన సమాచారం మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ మంజీరా లోకి వెళ్లి గాలించగా చెక్ డ్యామ్ పై భాగంలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై తెలిపారు. పంచాయితీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు నలుపు రంగు జిన్ ప్యాంట్, బ్లూ కలర్ చొక్కా ధరించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కొల్చారం పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు

## ఘనంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ,మే,22(జనసముద్రం న్యూస్)**
వెల్దండ మండల కేంద్రంలో బుధవారం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, మాజీ సర్పంచ్ లు వెంకటేశ్వరరావు, ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ,నాయకులు జంగిలి ఆనంద్, జోగయ్య ,మధుసూదన్ రెడ్డి, కొండల్ యాదవ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు



## పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర.. తిమ్మాపూర్ లో నిర్వహించిన హనుమాన్ మాల ధారణ స్వాములు..



**జనసముద్రం న్యూస్ మే 21 ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోనిహనుమాన్ మాల ధారణ స్వాములంతా స్వామివారి చిత్రపటంతో డీజె చంపుల్లతో వాడ వాడ తిరగగా భక్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేసి ఆహ్వానించారు.
ఈసందర్భంగాహనుమాన్ స్వాములు మాట్లాడుతూ. గత సంవత్సరం కూడా ఇలాగే హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలో శోభయాత్ర నిర్వహించామని తెలిపారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల అల్గునూర్ లో చదువుకున్న వారు ఇప్పటివరకు ఉద్యోగం పొందలేని వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల సిఓఇ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అలుగునూరులోని సిఓఇ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో చదువుకొని ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగం రానివారు ఉంటే వారికి ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకోసం ప్రభుత్వ చొరవతో ఉన్నతి ఫౌండేషన్ ముందుకొచ్చి పూర్వ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు అలుగునూరు సిఓఇ కళాశాలలో వెంటనే శిక్షణ కోసం దరఖాస్తు చేసుకొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కోరారు.





## కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఎడ్యుకేషన్ ఫెయిర్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 21**
తెలంగాణ విద్యా సమితి మరియు ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం లో జూన్ 8వ తేదీ, ఆదివారం రోజున అస్త్ర కన్వెన్షన్ సెంటర్
పోలీస్ హెడ్ క్వార్టర్ నందు మొట్ట మొదటి సారిగా విన్నూత్న రీతిలోఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నాం ..
ఈ కార్యక్రమం లో తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ యూనివర్సిటీలు పాల్గొంటున్నాయి.
విద్యార్థులు నేరుగా వారికి నచ్చిన యూనివర్సిటీ /కాలేజీలో ఇంజనీరింగ్ &మెడిసిన్ అడ్మిషన్స్ పొందవచ్చు. ఈ అవకాశాన్ని కరీంనగర్ పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా విద్యా సమితి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమం సంబంధించి బుధవారం రోజు కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌసు ఆలం గారిని వారి ఆఫీసు లో కలిసి వారితో ఎడ్యుకేషన్ ఫెయిర్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమములో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు




**జనసముద్రం న్యూస్ మే 21 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం**
చిన్నశంకరపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే, భారీ వర్షంలో ఆవిష్కరించారు. పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు,మాజీ సర్పంచ్ మీనా రవీందర్, అంబేద్కర్ సంఘం నాయకులు, మండల బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గం లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 21**
ఖానాపూర్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగారాజీవ్గాంధీ34వవర్ధంతివేడుకలునిర్వహించారు ఈ సందర్భంగా జన్నారం మండలంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతోసత్కరించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా జన్నారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజఫర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే అత్యంత ఇంటర్నెట్ కంప్యూటర్ ను దేశంలో అత్యున్నత స్థానంలో నిలిపారు ఆయన సేవలు ఈ దేశ ప్రజలు ఎన్నడు మరువరూ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అత్యధికంగా పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు.



## భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం – కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న రైతులు





**తొర్రూర్డివిజన్ మే 21 జనసముద్రంన్యూస్**
మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండల వ్యాప్తంగా బుధవారం కురిసిన భారీ వర్షానికి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయంలో ఈ అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడిసిందని రైతులు మండిపడుతున్నారు. రాశులుగా పోసిన ధ్యాన్యం నీటిలో కోటుకుపోయింది. బస్తాలన్నీ తడిసి మద్దెయ్యాయి. దీంతో రైతులు నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ధాన్యం అంతా నీటి మునిగినా ఇప్పటివరకు అధికారులు కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నదాతలు వాపోతున్నారు. తడిసిన ధాన్యం కొర్రీలు లేకుండా కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## హిందూ ఏక్తా యాత్రలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి :బత్తుల లక్ష్మీనారాయణ



**చొప్పదండి (జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండల పరిధిలోని గమ్లపూర్ గ్రామంలో భజన మండలి భక్తులు హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించినారు
బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శిబత్తు లలక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి నేతృత్వంలో తేదీ 22 గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి హనుమాన్ జయంతి ర్యాలీ కొనసాగుతుంది ర్యాలీకి పీఠాధిపతులు మరియు ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు నృత్య కళాకారులు హాజరవుతారు కావున యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని హిందువుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు హనుమాన్ భక్తులు కుల సంఘ నాయకులు మహిళలు మేధావులు భజన మండలి భక్తులు అభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై హిందూ ఎక్తా యాత్రలు విజయవంతం చేయాలని పోస్ట్ ఆవిష్కరించిన కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య రామదుగు ప్రశాంత్ ఆమనగంటి మహేష్ పాలమకుల వెంకటేష్ చిర్ర మల్లేశం మునిగాల తిరుపతి కోట ప్రకాశ్ గుజ్జుల జగన్ రెడ్డి కంకణాల సంతోష్ రేవెల్లి మధు రాముడు ప్రవీణ్ కస్ప చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**జనసముద్రం న్యూస్,**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి: సికింద్రాబాద్ సైనిక్ పురి రోడ్,ఎ.ఎస్.రావు.నగర్ లోని శ్రీ బ్యాక్విట్స్ ఫంక్షన్ హాల్ నందు నల్లమోతు వెంకటేశ్వర్ రావు–రాధారాణి కుమార్తె వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, నూతన వధూవరులు రమ్య–ఆదిత్య ను ఆశీర్వదించారు.



## అంబాజీపేట లో కురిసిన భారీ వర్షానికి తడిసిన ధాన్యం.

**జనసముద్రం న్యూస్మే 21 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలం చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి, బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షం కురవడంతో. గత 4 రోజుల నుండి కురిసిన అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. చేతికి అందిన పంట నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం రాశులతో పాటు, తూకం వేసిన సంచులు సైతం తడిసి ముద్దయ్యాయి. 10 నుండి 15 రోజులుగా ధాన్యం ఆరబోసి టాపర్లు కల్లుకొని సీరియల్ కోసం ఎదురుచూస్తున్నారు. టపర్లకు రోజుకు 200 లకు పైగా కిరాయి చెల్లిస్తూ ధాన్యం కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఒక్క గింజ కూడా వదలకుండా కొనుగోలు చేయాలి అని ఆవేదన్ వ్యక్తం చేస్తున్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 22,05.2025

## జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన తబితా ఆశ్రమంలో ఉన్న నిరుపేద యువతి వివాహం

- ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ దంపతులు - కన్యాదాత గా వ్యవహరిస్తూ సాంప్రదాయ పద్ధతి లో జరిపిన మానస వివాహం
- పెళ్లి పెద్దగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**జనసముద్రం న్యూస్ : మే 21**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్**

రామగుండంలో ఉన్న తబితా ఆశ్రమంలో ఉన్న నిరుపేద యువతి మానస వివాహాన్ని జిల్లా కేంద్రంలో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మానస చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన నేపథ్యంలో రామగుండంలో ఉన్న తబితా ఆశ్రమంలో చేరిందని పేర్కొన్నారు. మానస ఆశ్రమం లో చేరినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు పదహారు సంవత్సరాల పాటు తబితా ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతులు వారి పిల్లల వలె విద్యా బుద్ధులు నేర్పించి పోషించడం జరిగిందని ఆయన అన్నారు. మానస ఆశ్రమంలో ఉంటూ డిగ్రీ చదువు పూర్తి చేసిందని, అదే విధంగా ఆశ్రమంలోని పిల్లలందరికి విద్యబుద్ధులు నేర్పించేదని ఆయన అన్నారు. మానస కు జనగామ జిల్లా కు చెందిన యువకుడితో గత కొన్ని నెలల క్రితం పెళ్లి సంబంధం నిశ్చయం జరిగిందని, మానస వివాహం ఘనంగా నిర్వహించేందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్ వివిధ శాఖ అధికారులు అదే విధంగా పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మానస వివాహం ఘనంగా జరిపించేందుకు తగిన సహకారం అందించడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ పెళ్లి పెద్దగా వ్యవహారించి, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతులు కన్యాదాతగా వ్యవహరిస్తూ మానస కు తల్లిదండ్రులు లేని లోటును తీర్చారని, నిరుపేద యువతి మానస వివాహం కు స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు, ఆదనపు కలెక్టర్ వేణు గారు పెద్దపల్లి డిసిపీ కరుణాకర్ ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, బి డబ్ల్యుఓ.వేణుగోపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం దంపతులు, పిటి స్వామి, బాదే వెంకటేష్, లెనిన్, రమేష్, మరియు స్వచ్ఛందా సంస్థల ఐక్యవేదిక నిర్వహకులు గోలివాడ చంద్రకళ, ఆర్తి విజయ, రామ, జయహో జక్కిని శ్రీలత, హెల్పింగ్ హాండ్స్ శ్యామ్, జిల్లా వివిధ శాఖ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినందుకు ఆయన ఒక ప్రకటన లో పేరు పేరున దినేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సహాయాన్ని అందించిన భూక్య సురేష్ నాయక్

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :**





ఇటీవల అకాల మరణం చెందిన నలగాటి అక్కమ్మ , భర్త ఆగయ్య కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్, 50కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఆపద అనే పదం చెవిలో పడేలోపే, నేను ఉన్నాను అని తనవంతు సహాయం చేయడానికి ముందు ఉండే మంచి మనిషీ మన భూక్య సురేష్ నాయక్. తన సొంత మండలంలోనే కాదు, పాలేరు నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ఆపదలో ఉన్నారు అని తెలిస్తే, క్షణం ఆలోచన చేయకుండా తనవంతుగా ఏదో రూపంలో సహాయం చేయడానికి వెనుకాడని మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్. కూసుమంచి మండల కేంద్రంలో నలగాటి అక్కమ్మ మరణ వార్త విని, తనవంతుగా 50కేజీల బియ్యం, 3000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, మాదాసు ఉపేందర్ రావు, బెల్లంకొండ వెంకన్న , బారి వీరభద్రం, షేక్ నాగుల మీరా, పేంద్ర ఆంజయ్య , వసుకుల రామారావు , దామళ్ల పాపారావు , కాంగ్రెస్ యువజన విభాగం బెల్లంకొండ సాయి కిరణ్, మొహమ్మద్ రఫీ, వడిత్య సైదా నాయక్, కొమ్ము సుధాకర్, నలగాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డి.ద్వారకనాథ్ నాయుడు ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్....

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 22మే 25:**

మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, లంచం తీసుకొని మోసం చేసినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ను సస్పెండ్ చేశారు.

మదనపల్లిమండలంకోళ్లబైలు-1 గ్రామపంచాయతీ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా (గతంలో వాల్మీకిపురం మండలం కుర్ప్రర్తి సచివాలయంలో పనిచేసిన) పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, వాల్మీకిపురం మండలం కుర్ప్రర్తి గ్రామానికి చెందిన రెడ్డప్ప మరియు హరీష్ లకు ప్రధానమంత్రి యోజన పథకం కింద 06 లక్షల రుణం మంజూరు చేయిస్తానని, 30 వేల రూపాయలను వారిద్దరి దగ్గర నుండి తీసుకొని, 49 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా వారి దగ్గర నుండి తీసుకొని ఫేక్ ఐడి కార్డులను మరియు నకిలీ రుణ మంజూరు లేఖలను చూపించి వారిని మోసం చేసినట్లుగా ఏప్రిల్ 28న జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెడ్డప్ప మరియు హరీష్ లు జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెంటనే స్పందించి వారు పెట్టుకున్న అర్జీ పై పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని మదనపల్లి ఎంపీడీవోను ఆదేశించారు. రెడ్డప్ప మరియు హరీష్ లు అర్జీలో పేర్కొన్న విధంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ మోసం చేసినట్లుగా నిర్ధారణ చేస్తూ మదనపల్లి ఎంపీడీవో ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. మదనపల్లె మండల ఎంపీడీవోను తగిన చర్యలు తీసుకొని నివేదికను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సదరు ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ లో సస్పెన్షన్ ను నమోదు చేయాలని మదనపల్లి మండల సహాయ సాంఘిక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ముందస్తు అనుమతి లేనిదే డి.ద్వారకనాథ్ నాయుడు, గ్రామాన్ని విడిచి వెళ్లరాదని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**జనసముద్రం న్యూస్ : మే 21**






క్లిష్టమైనశస్త్రచికిత్సలనువిజయవంతంగాజిల్లాఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గత 4 సంవత్సరాలుగా గర్భ సంచిలో గడ్డ తో ఇబ్బంది పడుతున్న మైనారిటీమహిళకు. నేడు రక్తహినత మరియుఫిట్స్ఉన్న విజయవంతంగా డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీధర్ డా షౌరయ్య నిర్వహించారని ఆయన తెలిపారు. ఇలాంటి శాస్త్ర చికిత్సలు పెద్దపల్లి మాత శిశు హాస్పిటల్ లో నిర్వహిస్తున్నామని ,అవసరం ఉన్న ప్రజలుఈసేవలనువినియోగించుకోవాలని కోరారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లాకలెక్టం కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలువిజయవంతంగాజరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో కోరారు.

## టీడీపి మండల అధ్యక్షుడుగా లంక సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపిన మండల యాదవ సంఘం సభ్యులు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 21**



ద్వారక తిరుమల ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలమేరకు రెండవసారి లంకా సత్యనారాయణ(సత్తిపండు) నియమితులయ్యారు. ద్వారకాతిరుమల మండల యాదవ సంఘం సభ్యులు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపసాటి రామకృష్ణ యాదవ్ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు, సాయిల్ రమేష్ యాదవ్ ద్వారకా తిరుమల మండల యాదవ సంఘం అధ్యక్షులు, నీలపాల సత్యనారాయణ ,పాకనాటి దుర్గారావు నీలపాల పెద్ద రామకృష్ణ, ఎర్రగోర్ల నాగరాజు ఎర్రగోర్ల రామారావు,చింతపల్లిరాంబాబు, మానికలసత్యనారాయణ ,ముమ్మిడి సత్యనారాయణ, పాకనాటి శ్రీమన్నారాయణ , జోనుబోయిన భాస్కరరావు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట సంజీవిని - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్,**
**మే 21, వెల్దుర్తి.**



సీఎం సహాయ నిధిని పేదల పాలిట సంజీవని అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు.

మంగళవారంవెల్దుర్తిఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బక్క శ్రీనివాసరావు, లబ్ధిదారులకు సీఎంరిలీఫ్ ఫండ్ కు సంబందించిన రూ. 30000 వేల నగదు చెక్కులను ఆయన అందజేశారు.

నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఆపన్న హస్తంలా ఉన్న సహాయ నిధినిఆపదలోఉన్నవారుసద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మాజీ టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్, ఎస్వీఆర్కృష్ణ,భవిరిశెట్టిపూర్ణ ,సాగిన బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# పాపిరెడ్డి రఘునాథరెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన

## రాష్ట్రటీడిపి కార్యానిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు టిడిపి నాయకులు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ మే 21

ఎగువ అబ్బవరం కటవక్రింద పాపిరెడ్డి గారి పల్లె బుధవారం రోజు రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గాలివీడు రోడ్డు ఎగువ అబ్బవరం కట్టవ క్రింద పాపిరెడ్డి గారిపల్లెలో అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ మదనమోహన్ రెడ్డి తండ్రి పాపిరెడ్డి రఘునాధ రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, సుగవాసి ప్రసాద్ బాబు, రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి వెళ్లి భౌతికకాయానికి నివాళులు




అర్పించివారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఈనెల 24 న జరిగే సత్యసాయి జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవితమ్మ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప




పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 21:

పుట్టపర్తి మండలం కప్పలబండ వద్ద జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి సవితమ్మ తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి,పార్టీజిల్లా అధ్యక్షులు అంజినప్ప,కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్,ఇతర టీడీపీ నాయకులు బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించారు.టిడిపిజిల్లా మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనివిజయవంతంచేయాలనిమంత్రి సవితా, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆది నారాయణ,బోయ రామాంజనేయులు,విజయ్ కుమార్,శ్రీరామ్ రెడ్డి, పుల్లప్పఆదినారాయణరెడ్డి,మాజీసర్పంచ్‌చంద్రశేఖర్, సాలెక్క శ్రీనివాసులు,శ్రీ రామ్ నాయక్ బొమ్మయ్య, రామారావు,లక్ష్మీపతి, గంగన్న,టీడీపి నాయకులు కృష్ణ మోహన్ నాయుడు,తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

- దేశం కోసం అంకితమైన నాయకుడి త్యాగాన్ని స్మరిస్తూ
- కదిరి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు.
- ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ

కదిరి,జనసముద్రం న్యూస్,మే 21:-

భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కదిరి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమం ఖుదా బకాష్ అష్రఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది,చిలమత్తూరు మోహన్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలమత్తూరు మోహన్ గాంధీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఒక దార్శనిక నాయకుడు ఆధునిక భారతదేశ నిర్మాత మరియు సాంకేతికత,శాంతి,ప్రగతి కోసం అవిశ్రాంతంగా కృషిచేసినమహోన్నతవ్యక్తి. 1984లోప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన ఆయన భారతదేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించారు.సమాచార



సాంకేతికత (ఐటీ) రంగంలో ఆయన చేసిన కృషి ఈ రోజు భారతదేశం ప్రపంచ ఐటీ హబ్‌గా రూపొందడానికి బీజం వేసింది.కంప్యూటరైజేషన్, టెలికాం విప్లవం,శాస్త్రీయ పరిశోధనలకు ఆయన దూరదృష్టి ఊతమిచ్చింది.రాజీవ్ గాంధీ యువతకు స్ఫూర్తి ప్రదాత.ఆయన నాయకత్వంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కాగా, గ్రామీణ సాధికారతకు బలమైన పునాది వేయబడింది.శాంతి మరియుసహకారంకోసంఆయనచేసిన ప్రయత్నాలు, ముఖ్యంగా దక్షిణాసియా దేశాలతో సంబంధాలను బలపరచడం ఆయన విదేశీ విధానంలోని ఔన్నత్యాన్ని చాటుతాయి.దురదృష్టవశాత్తూ 1991 మే 21న శ్రీపెరంబదూర్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిలో ఆయనను కోల్పోయాము. అయినప్పటికీ,ఆయన స్ఫూర్తి, ఆదర్శాలు మరియు దేశం కోసం చేసిన త్యాగం మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయి.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆశయాలను స్మరిస్తూ ఆయన కలల సమైక్య,శక్తివంతమైన భారతదేశ నిర్మాణంలో మనమందరంకలిసికృషిచేయాలని సంకల్పించాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతిని నెలకొల్పేందుకు ప్రతిజ్ఞ చేశారు.

రాజీవ్ గాంధీ కి మన హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటించామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇందాదుల్లా ఖాన్, శౌకత్ అలీ ఖాన్ నాయకులు చంద్ర, మహేష్,రాఘవ,సునీల్, చంద్రిల్,సాయి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో రోశయ్య జాతీయ అవార్డు ప్రధమ వ్యక్తి డా. కొల్లూరి !

జనసముద్రం న్యూస్ పెడన (మే21)

పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి హెూంశాఖ వైద్యశాఖ ఆర్థిక శాఖ జౌళి శాఖ విద్యుత్ శాఖ గృహ నిర్మాణ శాఖ తదితర మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా పనిచేసిన రాజకీయ ఉద్దండుడు అపర చాణిక్యుడు మాన్యశ్రీ కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును డా. కొల్లూరి అందుకున్నారు. నటరత్న డా నందమూరి తారకరామారావు 102వ జయంతి, దర్శకరత్న దాసరినారాయణరావు78వజయంతినిపురస్కరించు కొనివిశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. కొల్లూరి నిస్వార్థ సేవలను గుర్తించిన దాసరి నారాయణరావు కల్చరల్




అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపకులు సినీ దర్శకులు పి ఏ భాస్కర రావు ప్రతిభ సేవా సంస్థ వ్యవస్థాపకులు అడవి రాజు తదితరులు డా. కొల్లూరిని వస్త్ర కిరీటం దుశ్యాలువ తో ఘనంగా సత్కరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటిరోశయ్యమెమోరియల్‌జాతీయ అవార్డును సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేశారు.

ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో అందుకున్న ప్రథమ వ్యక్తిని కావడం ఎంతో సంతోషంగా ఉందని నాకు ఈ వార్డును అందజేసిన నిర్వాహకులకుడా.కొల్లూరికృతజ్ఞతలుతెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ ప్రతినిధులు తో పాటు పట్టణ పుర ప్రముఖులతోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పలువురు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.

# నాటు సారా అనుమానితులను గుర్తించిన ఎక్సైజ్ బృందం

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 21.

మాచర్ల నియోజకవర్గం లోని చింతల్ తండ గ్రామంలో,ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా గుంటూరు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, సూచనల మేరకు చింతల తండా గ్రామంలో విపి సౌత్,ఎస్సై బృందంతో కలిసి తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడ నాటు సారా తయారీ దొరకలేదు, ఇంకా లోతైన దర్యాప్తు చేస్తుండగా గ్రామంలో పదిమంది అనుమానితులను గుర్తించి పట్టుకొని,వారిని మాచర్ల,మండల ఎగ్జిక్యూట్ మెజిస్ట్రేట్,ఎదుట హాజరపరిచి,వారిని అండర్ సెక్షన్ 128 బి.ఎన్.ఎస్ చట్టం కింద



బైండోవర్ చేయడమైనది అని వారు తెలియజేశారు. ప్రోహిబిషన్ ఎక్సైజ్ సీఐ ఎన్వి రమణ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలంలో నాటు సారా రహిత గ్రామాలుగా మార్చటానికి అక్కడ ఉన్న స్థానికులైన ప్రజలు కూడా సకరించాలి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల,ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారులు,మరియు వి పి సౌత్ సివిల్ పోలీస్ బృందం పాల్గొన్నారు..

# చింతలపూడి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఒక పంచాయతీని తీసుకోని 3 నెలలో ఆదర్శ పంచాయతీగా చేయాలనీ చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే21

చింతలపూడి మండలం వి కే ఎం ఫంక్షన్ హాల్ వద్ద జిల్లా డీపీవోఅనురాధ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గం పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా నుండి వచ్చింది ప్రజలకు సేవ చేయటానికి, నియోజకవర్గం అభివృద్ధి చేయటానికి. నిర్లక్ష్యం వదిలి, ప్రజలకు జవాబు దారితానంగా ఉండాలి.

చింతలపూడి నియోజకవర్గం లో పని చేసే పంచాయతి కార్యదర్శులు పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు

ఎవరూ పనిచేయటం లేదని, బాధ్యతయూతంగ ఉండటం లేదని వెంటనే పనితీరు మార్చుకోవాలిలి

.14,15 వ ఆర్థిక సంవత్సరం నిధులు వివరాలు, జమ



ఖర్చులు, పన్నులు వివరాలు అందజేయాలి.

తీసుకునే జీతానికి నాయ్యం చేయండి.,

ఎప్పటికప్పుడు మీ పని తీరును చెక్ చేస్తుంటాను అని తెలిపారు, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు అధికారులు, నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సుధాకర్ యాదవ్ .మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవం భారీ అన్న సంతర్పణ.

## ప్రముఖ పారిశ్రామికవేత్త సుధాకర్ యాదవ్ మాధవి దంపతులు ,తమర్ల గోత్రం

రైల్వే కోడూరు జనసముద్రం, న్యూస్ మే 21



ఆంధ్రప్రదేశ్ నెల్లూరు పట్టణం ప్రముఖ పారిశ్రామికవేత్త దూడల.సుధాకర్ యాదవ్ , మాధవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమార్తె మౌనిక కుమారుడు ప్రదియన్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు భారీ అన్నదాన కార్యక్రమం జరిపించారు 21-05-2025 మధ్యాహ్నం ,రాత్రి రెండు పూటలా ప్రత్యేక అద్భుతంగా జరిపెంచారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య ఫుడ్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ సిద్ధమ్మ ఓ ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. ఇలాగే ఎవరైనా పెళ్లి రోజులు మరియు పుట్టినరోజులు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9703105755,8501005384, 9440883354,8096480915.

# మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావాలి అని దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రేమ పూర్వక ఆహ్వానం మేరకు హాజరైన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 21

ఈరోజు దెందులూరు నియోజకవర్గం, గోపన్నపాలెం, నిమ్మకాయల యార్డ్ లో జరుగుతున్న దెందులూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీతక్క డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావాలి అని దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రేమ పూర్వక ఆహ్వానం మేరకు హాజరైన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్

# యోగ వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపి,పలు ఆసనాలు చేయించారు.నగర పంచాయతీ కమిషనర్ ఎ.రాంబాబు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 21

యోగ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింతలపూడి వేగిలింగేశ్వర వాకింగ్ ట్రాక్ పై యోగా ఆసనాలు వేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి తహసిల్దార్ షేక్ షకీలా మాట్లాడుతూ యోగ వలన మానసిక ప్రశాంతత కలుగుతుంది అని,నేటి ఒత్తిడి సమాజంలోప్రతిఒక్కరూ తప్పనిసరి యోగ వ్యాయామాలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యోగ గురువు సురా రెడ్డి యోగ వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపి,పలు ఆసనాలు



చేయించారు.నగరపంచాయతీకమిషనర్ ఎ.రాంబాబు, కూటమి నాయకులు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గురువారం లక్కిరెడ్డిపల్లి లో తిరంగా ర్యాలీలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొంటారు

## లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 21

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా గురువారం నాడు లక్కిరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా,యువజన &క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నారని లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారతదేశ త్రివిద సాయుధ దళాల,శౌర్యం,ధైర్యం త్యాగాలను గౌరవిస్తూ ఈ కార్యక్రమం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి బస్టాండ్ నందులి మూడు రోడ్ల కూడలి వరకు తిరంగా ర్యాలీ జరుగును,. కావున ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా దేశభక్తి ఉన్న ప్రతి పౌరుడు, మండిపల్లి అభిమానులు, ప్రజలు పాల్గొనాలని యనమల మదనమోహన్ తెలియజేశారు.

# కామవరపుకోట మరియు టి.నర్సాపురం మండలం లోని బ్రాందీ షాపులను ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి అధికారులు అకస్మిక తనిఖీలు జరిపినారు! చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. పి.అశోక్

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 21

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి స్టేషన్ పరదిలో , చింతలపూడి మండలం లోనీ గ్రామము నకు చెందు పాత నాటు సారాయి కేసులలో నిందితుడు జరబాల రాము ను 129 బంస్ చట్టం ప్రకారము చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది! అలాగే కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి కు చెందిన , భాస్కర సాయి రంగ ప్రకాష్ ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కామవరపుకోట తహసిల్దార్ వారి ముందు ఇది వరకు 129 బంస్ చట్టం ప్రకారము సత్ప్రవర్తన తో మెలుగుతానని బైండ్ ఓవర్ బాండ్ జారీచేయగా , సదరు బాండ్ ను ఉల్లంఘించి నందుకు మరియు కొత్తగా నాటు సారాయి కేసులో బెల్లం సరఫరా చేసిన నిందితుడు గా పట్టుబడినచో సదరు బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించి నందుకు గాను ఆయనకు జరిమాన వేసి చెల్లించవలసిదిగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కామవరపుకోట ఆదేశాలు జారీ చేయడమైనది! ఈ మేరకు సదరు వ్యక్తి రూ:25,000/- జరిమానా ను చలానా రూపములో గవర్నమెంట్ వారికి ఈ రోజు బ్యాంకు లో చెల్లించడమైనది!



కామవరపుకోట మరియు టి.నర్సాపురం మండలం లోని బ్రాందీ షాపులను ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి అధికారులు అకస్మిక తనిఖీలు జరిపినారు!ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు , ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram